# గురువులారా వందనం

పల్లవి : వందనం వందనం
చదువు నేర్పే గురువులారా
వందనం వందనం
తీర్చి దిద్దే గురువులారా
వందనం అభివందనం

చరణం: జ్ఞానాన్ని అందించి
అజ్ఞానం తొలగించి
బతుకు బాటను చక్క దిద్దే ..2..
నిజమైన గురువులారా
వందనం అభివందనం

చరణం: ఆటలతో పాటలతో
పాఠాలను బోధించి
విద్య యందు ఆసక్తిని కలిగించే ..2..
ప్రియమైన గురువులారా
వందనం అభివందనం

చరణం: సద్బుద్ధి సంస్కారము
చక్కగాను నేర్పించి
సన్మార్గంలో అడుగులు వేయించే ..2..
సత్యమైన గురువులారా
వందనం అభివందనం

చరణం: ఆలోచన పాదుకొలిపి
వివేకాన్ని మేలుకొలిపి
సంఘర్షణ లధిగమింప జేసే ..2..
స్ఫూర్తినిచ్చే గురువులారా
వందనం అభివందనం

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com